# మావారమకోని

— మల్లం శ్రీహరి

వేసవికాలం... డాబామీద పడుకొని వుంది 'సుమిత్ర'

"అబ్బ! ఏంటండీ 'మళ్ళీ' ఇప్పుడేనా?" అంది నడుంపై వున్న భర్త చేతులను విసుగ్గా తీస్తూ.

ఉలిక్కిపడ్డాడు 'రమానంద్'

"నేనొచ్చింది ఇప్పుడేగా?" 'మళ్ళీ' అంటా వేంటి?" అనుమానంగా అన్నాడు.

"అబద్ధాలు ఎప్పటినుంచి నేర్చారు? ఇందాకా మీరూ..."

"హా! నేనా..." ఆత్రంగా అడిగాడు.

"ఛీ పొండి! మీరు చేసిన అల్లరిపనులు నా నోటితో వివాలవా మీ ప్లాన్! నేను చెప్పను బాబూ" అంది సిగ్గుపడుతూ.

"నీ సిగ్గు చింకలెత్తుకపోను. అసలేం జరిగిందో చెప్పేదువు?" కోపంగా అన్నాడు.

"నా ఒళ్ళు హూనం చేసింది చాలక! ఏం తెలియనట్టు నాటకమాడుతున్నారా?" బుంగ మూతి పెట్టుకొని అంది.

అతని మొహంలో రంగులు మారాయి.

నెత్తిపై పిడుగుపడ్డట్టయింది.

"ఛీ! నన్ను మోసం చేశావ్! నీ మలినమైన శరీరంతో నన్ను తాకకు. వెళ్ళిపో నా యింటి నుంచి" సీరియస్‌గా అంటూ ఆమెను దూరంగా నెట్టేశాడు.

ఆమె కిలకిల నవ్వింది.

"ఇంకా ఎందుకా నవ్వు. నా బ్రతుకు నవ్వులపాలు చేశావ్. రేపు నలుగురిలో తలెత్తుకొని ఎలా తిరగను?" బాధగా అన్నాడు.

"పిచ్చిమొద్దూ! ఇందాక నేను చెప్పింది మీరు నా కలలో చేసిన అల్లరి పనుల గురించి."

"హమ్మయ్య!" అతని మొహం సంతోషంతో విప్పారింది. "ముందే ఆ మాట చెప్పొచ్చుగా?" అన్నాడు.

"మిమ్మల్ని ఆటపట్టిద్దామని" అంది అతణ్ణే దగ్గరికి లాక్కుంటూ.

"సారీ డార్లింగ్! అనవసరంగా నిన్ను అనుమానించాను." అంటూ ఆమెను పూర్తిగా ఆక్రమించాడు.

ఆ తర్వాత అతడు అలసిపోయి నిద్రలోకి జారిపోయాడు.

ఆమె కూడా కళ్ళు మూసుకుంది.

కాని నిద్రపట్టడం లేదు.

మనసు ఆలోచనలో పడ్డది...

"ఇందాక జరిగిన సంఘటన కలకాదు పచ్చి నిజం. అంతా చీకటి ఎవరో ఒకతను మంచంపైకి వచ్చాడు. నన్ను ముద్దులతో ఉక్కిరిబిక్కిరి చేశాడు. అతని చిలిపిపనులకు నా శరీరంలోని అణువణువు పులకరించిపోయింది. ఆ తర్వాత స్వర్గాన్ని చూపించాడు."



అంతవరకు జ్ఞాపకం. తర్వాత మత్తుగా నిద్రలోకి జారిపోయాను.

"వెరీగుడ్! పరాయి మగాడితో కులికినా! నీ భర్తని మాత్రం భలే నమ్మించావ్?"

"ఎవరు నువ్వు?" అడిగింది ఉలిక్కిపడుతూ.

"నీ మనస్సాక్షిని"

"సారీ! అందులో నా తప్పేమీ లేదు"

"కాని నీ భర్తని మోసం చేస్తున్నావ్‌గా"

"మోసం! ఆయన మాత్రం ఆఫీసు పనిమీద టూర్‌లకు వెళ్ళినప్పుడల్లా ఎంతమందితో కులకడం లేదు?"

"అఫ్‌కోర్స్! అతను మగాడు"

"అందుకే! అతనికి నిజం చెప్పలేదు. చెబితే అతడు నాతో కాపురం చేస్తాడా? చెడిపోయిన ఆడదానివని, పరాయి మగాడితో అక్రమసంబంధ ముందని లేనిపోని నిందలు వేసి నా జీవితం నాశనం చేస్తాడు. అయినా 'ఆ పని' కావాలని చేశానా?"

"మరి...?"

"మావారమకొనేగా?" అంది సిగ్గుపడుతూ.